

అన్నపూర్ణ సినీ ఎంటర్ ప్రైసెస్

ఊర్వశి

ఈస్ట్‌మన్ కలర్



కథా సారథులు

'ఊర్వశి' శారద
'భరత్' సంజీవ్‌కుమార్
'ఊర్వశి' శారద
గిరిబాబు
సత్యనారాయణ
రాజబాబు
అల్లురామలింగయ్య
రావుగోపాలరావు
రాజశ్రీ
పుష్పలత
పుష్పకుమారి
బేబీ సుమతి.

కథామల్లిక

చీకటి వెలుగులు—తెలుపు-నలుపులు ఆ సృష్టికర్త కల్పనలే!

కాని మనిషి వెలుగుని-తెలుపుని ప్రేమించినంతగా చీకటిని, నలుపుని ప్రేమించలేడు. అది మనిషి దుర్బలత్వం కాదు-మనసు నైజం.

జమీందారు ఆనందరావు ఆ వూరిలో పేరు ప్రఖ్యాతులున్న వ్యక్తి. ఆయనకు సుగుణ-అరుణ అనే యిద్దరు కవలపిల్లలు.

తలలో మల్లెపువ్వుల్తో పోటీపడే శరీరఛాయ సుగుణదైతే-స్వచ్ఛమైన సరోవరంలో నల్ల కలువలాంటి శరీరఛాయ అరుణది.

సౌందర్యారాధకుడైన ఆనందరావు సుగుణంటే ప్రేమగా ఉండేవాడు. అరుణను దగ్గరకు రానిచ్చేవాడు కాదు. చిన్నప్పటినుంచి తండ్రి అంటే గుండెల్లో బాధని, కళ్ళల్లో కోపాన్ని పెంచుకుని-వాటితోపాటు తానూ పెరిగి పెద్దదయింది అరుణ.

ఆనందరావు తండ్రి ధర్మారావు. పాతకాలపు జమీలు, దర్బాలు పోయినా-వర్తమానంలో నాటి వైభవాన్ని తలుచుకుంటూ కాలం గడుపుతున్న మనిషి. గుమస్తా నాగలింగంతో చదరంగం ఆడుకుంటున్న మనిషి.

పెళ్ళీడు కెదిగిన అరుణకు పెళ్ళవడం కష్టమైంది. ఎంతటి అనాకారి పురుషుడయినా తన భార్య రూపసి కావా లని కోరుకుంటాడు, ఆ విధంగా ఎంతోమంది అరుణను

చూసుకోవటానికి వచ్చి పెదవి విరిచి పోయేవారు. ఒకరి కోసం ఆగనికాలం దానంతటది సజావుగా సాగిపోతోంది.

ఓరోజు ఆ యింటికి గిరి అనే అబ్బాయి ఉద్యోగం కోసమని వచ్చాడు. ధర్మారావు ప్రాపకంవల్ల వారి ఫ్యాక్టరీలో స్థానం సంపాదించుకున్నాడు. ఆనందరావు యింటి అవుట్ అవుస్‌లో వుంటున్నాడు.

అరుణ తోటలో కూర్చుని తన జీవితానికి నిష్కృతి లేదా అని విలపిస్తోంది ఓ రోజు. అదేసమయానికి అక్కడికొచ్చిన గిరి - అరుణను నోరారా పొగిడాడు, మనసారా అభినందించాడు!

జీవితమంతా ముళ్ళలో, ద్వేషాలలో, నిందలలో, అపనిందలలో గడిచిపోతుందనుకున్న అరుణకు అతని పిలుపు, ఓదార్పు మోహనరసశిలా పన్నీటి జల్లులా అనిపించింది. సంతోషతరంగాలలో ఉప్పొంగిపోయింది. సోదరి సుగుణతో గిరిని పెళ్ళి చేసుకుంటానని చెప్పింది. అరుణ పంతం-పట్టుదల తెలిసిన సుగుణ-తాను ఎంత చెప్పినా ఊరుకోదని తండ్రి ఆనందరావుతో చెప్పింది; ఒప్పించింది. తాతయ్య ధర్మారావు ఆమోదంతో అరుణ-గిరి భార్యాభర్తలయ్యారు.

అయిన తర్వాత అరుణ జీవితం— చిత్రమైన మలుపులు తిరుగుతుంది—

ఆమె జీవిత గమనం ఎలా సాగిందన్నదే అన్నపూర్ణ సినీ ఎంటర్‌ప్రైజెస్ "ఊర్వశి" కథా కదనం. దానికి వెండితెరే సమాధానం—

రాసినవారు : పాడినవారు :

డా॥ సి. నారాయణరెడ్డి. ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, వాణీజయరాం.

పల్లవి -

మగ : ప్రతి అందం జంటకోసం
పలవరించి పోతుంది

ఆడ : జతగూడే బ్రతుకులోనే
ప్రతి రాగం పలుకుతుంది
అనురాగం పండుతుంది

చరణం -

మగ : కొండ కోరుకుంటుంది
కలికి మబ్బు జంటను
కడలి కోరుకుంటుంది
కన్నె వాగు జంటను

ఆడ : కన్నెదాని పరువం కోరుకుంటుంది
చిన్నవాని జంటను
చినవాని జంటను—

ఆడ : పెదవి కోరుకుంటుంది
మరో పెదవి జంటను
మేను కోరుకుంటుంది
మరో మేని జంటను

మగ : వలచిన హృదయం కోరుకుంటుంది
తొలి వలపు పంటను
తొలి వలపు పంటను

చరణం -

రాధా కృష్ణుల జంట
రస జగతికి తొలివెలుగు

ఆడ : సీతా రాముల జంట...ఆ
వెలుగుకే కనువెలుగు

ఇద్దరు : ఆ వెలుగే మన జీవనపథమై
సాగి పోదాములే।
సాగి పోదాములే॥

రాసినవారు : డా॥ సి. నారాయణరెడ్డి

పాడినవారు : పి. సుశీల.

పల్లవి :

ఎవరు వింటారు
మూగ కన్నీట। కరిగే నా పాట

చరణం 1 :

అన్ని వన్నెలు। ఆ దేవుని కల్పనలే।
ఉభయ సంధ్యలు - తెలుపు నలుపుల
కలయికలే।
మరి తెలుపంటే ఎందుకు మోహం
నలుపంటే ఎందుకు ద్వేషం— ॥ఎవరు॥

చరణం 2 :

నల్లని కనుపాప లేనిదే-చల్లని చూపే లేదు
నల్లని రాతిరి లేనిదే-ఎర్రని ఉదయం లేదు
మరి! వెలుగంటే ఎందుకు మోహం!
చీకటంటే ఎందుకు ద్వేషం— ॥ఎవరు॥

చరణం 3 :

కురిసే కన్నీరు - వెలిసే ఆ రోజు వస్తుందా?
కొలిచిన దైవం కోరిన వరమే యిస్తుందా?
తోడు లేక నీడ లేక వసివాడిపున్న - నా
మోడు బ్రతుకులో కళ్యాణ గీతం పలికేనా?

రాసినవారు :

డా॥ సి. నారాయణరెడ్డి.

పాడినవారు :

పి. సుశీల.

పల్లవి :

అందని ఆకాశం అందుకున్నానులే!
పొందని అనురాగం పొందగలిగానులే!
ఇది తొలి పొద్దులే నా అందానికి
ఇక తుది లేదులే నా ఆనందానికి!

చరణం 1 :

కలలే ఎరుగని నా కళ్ళకు ఒక
కమ్మని రూపం దొరికింది
ఇన్నాళ్ళ కన్నీళ్ళలో పున్నమి
వెన్నెల విరులై సిరులై విరిసింది
నింగిని పొడిచే రంగుల హరివిల్లు
ముంగిట తానే నిలిచింది—నా
ముంగిట తానే నిలిచింది

చరణం 2 :

తీగ తెగిన బ్రతుకు వీణపై
రాగ మాలిక పలికింది!
ఏ గాలి ఎదిరించినా—నా
జీవన నావకు కోరిన తీరం దొరికింది
వేకువ లేని చీకటి గుడిలో
దైవమే దీపమై వెలిగింది—నా
దైవమే దీపమైవెలిగింది

రాసినవారు : ... పాడినవారు :

డా॥ సి. నారాయణరెడ్డి. ... ఎస్. జానకి.

పల్లవి :

వయసే ఊరుకోదురా !
మనసే నిలువనీదురా !

అనుపల్లవి :

కన్నులనిండా కైపెక్కుతుంటే
వెన్నెల రాతిరి వేడెక్కుతుంటే
ఒళ్ళంత ఆవిరి ఊరేగుతుంటే
ఒంటరి తనం కాల్చేస్తుంటే ॥వయసే॥

చరణం 1 :

రోజు రోజుకొక కొత్త కోరిక రాజుకుంటుంది
రేయి రేయికొక వింత కోరిక రివ్వుమంటుంది
రుచులెరిగిన పిచ్చి పరువం రెచ్చిపోతుంది
ఆ రుచులే కావాలని పదేపదే కోరుకుంటుంది
॥కన్నుల॥

చరణం 2 :

లేత నడుము నీ పిడికిట కూతవేసింది
దోర సొగసు తననుతానే ఆరవేసుకుంది
తడిగాలికి పురివిప్పిన తనువూగింది
ఊగి ఊగి నీ కౌగిట ఒదిగి ఒదిగిపోతూవుంది
॥వయసే॥

రాసినవారు : పాడినవారు

వీటూరి. చక్రవర్తి మరియు సావిత్రి, గాయత్రి, స్వర్ణ

పల్లవి :

మగ : పంచరంగుల చిలకల్లారా!
పరువాల మొలకల్లారా!
నే మెచ్చే వారే రావాలి!
మనసిచ్చే వారే కావాలి! ॥పంచ॥

మొ॥పిల్ల : అందం చందం చూసుకో
బాగా ఎన్నిక చేసుకో!
అన్నీ కుదిరితే
అప్పుడే పెళ్ళి చేసుకో

మగ : దేశంలోని దరిద్రమంతా
మీ దుస్తుల్లోనే కనిపిస్తోంది
సిగ్గూ ఎగ్గూ లేని ఆడదాన్ని
చూస్తేనే పాపం వస్తుంది
ఆహాఁ అయినా అమ్మాయి

ఆడ : ఊ

మగ : వంటా వార్పూ వచ్చునా...?

ఆడ : నో ... నో ... నో

మగ : పిల్లల పోషణ తెలుసునా...?

ఆడ : ఐ హేట్ చిల్డ్రన్

మగ : సంసారాన్ని బాగా నడిపే
ఓర్పూ, నేర్పూ మీకుందా...?

ఆడ : ఐయామ్ సారీ ॥పంచ



రెం॥పిల్ల : ఆడా మగా తేడా లేదు
ఆనందానికి హద్దే లేదు
సుఖించడం మా సిద్ధాంతం
రా-రా-రా-ఎందుకు రాద్ధాంతం
హరె—హరె—హరె రామా—
హరె—హరె—హరె కృష్ణా

మగ : ఆడా—మగా తేడా తెలియని
ఆడది నాకొద్దండీ!
ఆదివాసుల వారసులారా!
అడవులలోకే వెళ్ళండీ!
మృగాల వలెనే బ్రతకండి

మూ॥పిల్ల: గుంటూరు గోంగూర తినిపిస్తాను
తియ్యనైన ఎంకి పాట వినిపిస్తాను
గుట్టుగా కాపురం చేస్తాను
పండులాంటి కొడుకునే యిస్తాను.
గుమ్మడి పండులాంటి కొడుకునే యిస్తా

మగ : రావే బంగరు బొమ్మా
నా—రమణి ముద్దులగుమ్మ॥

క ళా సా ర థు లు

మాటలు: సత్యానంద్

పాటలు: డా॥ సి. నారాయణరెడ్డి, వీటూరి.

సంగీతం: చక్రవర్తి.

నేపధ్యగానం: ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల, చక్రవర్తి,
వాణీజయరామ్, సావిత్రి, గాయత్రి, స్వర్ణ.

కళ: కుదరవల్లి నాగేశ్వరరావు.

కూర్పు: అంకిరెడ్డి.

నృత్య: చిన్నిసంపత్, రాజుశేషు.

స్థిరచిత్రాలు: శ్యామ్‌కుమార్

దుస్తులు: రాజు

మేకప్: నారాయణ, రమేష్, మండూరి సత్యం,
రామకృష్ణ, అర్జునరావు

ప్రొడక్షన్ కంట్రోలర్: డి. కోటేశ్వరరావు

ఫోటోగ్రఫీ: పి. భాస్కరరావు

సహాయదర్శకుడు: మురళి

సహకారదర్శకులు: రామ్‌సూరి ఎమ్. అప్పారావు.

దర్శకత్వం: కె. బాపయ్య.

నిర్మాత: పి. రాఘవరావు.



